ప్రజాశక్తి

శనివారం 12 ఆగష్టు 2023 | 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

అంతా వ్యూహకర్తలదేనా?

- సీనియర్ నేతల పాత్ర కూడా నామమాత్రమే
- ఎన్నికల నిర్వహణలో అంతా ఐప్యాక్... బృందాలే

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఎక్కడ సభ పెట్టాలి? ఎక్కడ ఏ తరహా జెండాలు కట్టాలి? ఎక్కడ ఏ తరహా ఫ్లెక్సీలు పెట్టాలి? జనాన్ని ఎలా సమీకరించాలి? చివరికి ముఖ్య నేతలు ఏమి మాట్లాడాలో కూడా ఇప్పుడు నిర్ణయించేది ఎన్నికల వ్యూహకర్తలే. అంతా వారు చెప్పినట్లు వినాల్సిందే.. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో గెలిచేందుకు కోట్లు కుమ్మరించి ఇప్పుడు కొత్తకొత్త కంపెనీలను తెచ్చుకున్నాయి. వ్యూహకర్తలుగా పెట్టుకున్నారు. రోజువారీ పార్టీల వ్యవహారం అంతా వారి కనుసన్నల్లోనే సాగుతోంది. ప్రజల నాడిని ఎలా ఉందో వాళ్లే తెలుసుకొని పార్టీలకు చేరవేస్తున్నారు. పార్టీలకు కలిసొస్తే అధికారం.. లేకుంటే జనం వ్యతిరేకంగా ఉన్నారంటూ ఆ వ్యూహకర్తలే ఏదో ఒకటి చెప్పి మొఖం చాటేస్తారు. ఎందుకంటే అధికారం ఒక పార్టీకే దక్కుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి పార్టీకి ఇప్పుడు ఎన్నికల వ్యూహకర్తలు ఉన్నారు. వైసిపికి ప్రశాంత్‌కిషోర్ నేతృత్వంలోని ఐప్యాక్ బృందం ఉండగా.. తెలుగుదేశం పార్టీకి రాబిన్‌శర్మ నేతృత్వంలోని షోటైమ్ కన్సెల్‌టెన్సీ బృందం ఉంది. ఈ రెండు పార్టీలకు నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ అన్ని రకాల సూచనలు, సలహాలు ఈ బృందాలే ఇస్తున్నాయి. పార్టీల నడకను ఇవే నిర్ణయిస్తున్నాయి. గతంలో సిఎం జగన్ పాదయాత్రలకు, ఇతర ఎన్నికల సభలకు ఐప్యాక్ బృందమే దిశానిర్దేశం చేసింది. నెలకు వీరికి రూ.కోట్లలోనే చెల్లిస్తున్నారు. ఇటీవల జిల్లాలో తెలుగుదేశం యువ నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రకూ షోటైమ్ బృందమే అన్ని తామై వ్యవహరించింది. ఈ బృందాల సూచనలతోనే పాదయాత్ర మొత్తం సాగింది. ఈ తరుణంలో జిల్లాల్లో పార్టీలలో ఉండే సీనియర్ నేతల పాత్ర ఇప్పుడు పూర్తిగా నామమాత్రమైంది. చివరికి పార్టీల సభలు, యాత్రల్లోకి ఆయా పార్టీల మీడియాను మాత్రమే అనుమతించాలనే అప్రజాస్వామ్యకమైన పరిస్థితిని ▶ 2లో

శక్తివంతమైన జిల్లాగా బాపట్ల

- కొత్త జిల్లాలను అభివృద్ధి చేసుకోవడం మహాయజ్ఞం వంటిది..
- 'ప్రజాశక్తి వార్షికోత్సవం' సభలో బాపట్ల శాసనసభ్యులు కోన

ప్రజాశక్తి వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రఘుపతి, ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

శక్తివంతమైన జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దుకోగలమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. శుక్రవారం ప్రజాశక్తి ఆధ్వర్యంలో బాపట్ల తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణమండపంలో జరిగిన ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభలో కోన రఘుపతి ముఖ్యఅతిథిగా మాట్లాడారు. బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధిపై చర్చకు తొలిసారిగా ప్రజాశక్తి తెలుగు దినపత్రిక ముందుకు రావడం శుభ పరిణామమని తెలిపారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలను అభివద్ధి చేసుకోవడం ఒక మహాయజ్ఞం వంటిదన్నారు. ఇప్పటికీ కూడా జిల్లా అభివృద్ధికి సరైన పునాదులు పడలేదని, ఎంతో అభివద్ధి మున్ముందు జరగాల్సి ఉందన్నారు. కేంద్రం జిల్లాలను గుర్తిస్తూ పూర్తిస్థాయి నోటిఫికేషన్ వచ్చాక అన్ని వనరులూ సమకూరడంతో పాటు, కేంద్ర కార్యాలయాలు కూడా జిల్లాలో ఏర్పాటు అవుతాయన్నారు. తన 21 ఏళ్ల కషి ఫలితం, తన తండ్రి కోన ప్రభాకరరావు 47 ఏళ్ల ఆలోచన రాబోయే తరాలకు, రాబోయే తరాల భవితకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రాజకీయాలకతీతంగా బాపట్ల అభివద్ధికి కలిసి రావాలన్నారు. మరింత బలమైన బాపట్లగా తీర్చిదిద్దుకునేందుకు ప్రజాశక్తి ఏర్పాటు చేసిన బాపట్ల సమగ్రాభివద్ధి చర్చావేదిక భవిష్యత్తుకు పునాది కావాలన్నారు. ఈ విధమైన చర్చా వేదికను జిల్లావ్యాప్తంగా నిర్వహించి బాపట్ల ప్రజల్లో ప్రజాశక్తి పత్రిక ద్వారా మరింత ఊపిరి ఇచ్చే విధంగా మరింత ప్రచారం జరగాలన్నారు. బాపట్ల అభివద్ధికి మరింత ప్రచారం జరగాలన్నారు. జిల్లా అభివద్ధి జరిగింది గోరంత.. జరగాల్సింది కొండంతగా ఉందన్నారు. మరింత కృషితో దశల వారీగా పట్టణాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దుకోగలిగామన్నారు. వ్యవస్థల్లో మితిమీరిన రాజకీయ జోక్యం అంత మంచిది కాదన్నారు. ప్రజల సంక్షేమానికి విప్లవాత్మకమైన మార్పులు తెస్తుంటే ప్రభుత్వంపై విమర్శలు తప్పడం లేదన్నారు. రానున్న కాలంలో సమిష్టి కృషితో బాపట్ల జిల్లాను సమున్నతంగా తీర్చిదిద్దే కృషి జరుగుతుందన్నారు. అభివృద్ధి అంటే పెద్దపెద్ద భవనాలు, బ్రిడ్జీలు నిర్మించటమే కాదు.. సామాన్యుడికి ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. ఆ దిశగా జగన్ ప్రభుత్వం సామాన్యులకు సంక్షేమ చేయూతనిస్తోందన్నారు. పేదవాడికీ సొంత ఇల్లు సౌకర్యం కల్పించాలన్న ధ్యేయంతో ప్రతి ఒక్కరికీ సెంటున్నర చొప్పున స్థలం కేటాయించడం ▶ 3లో

చెక్కు అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

స్వశక్తి సంఘాలకు అండగా ప్రభుత్వం: కలెక్టర్

పేజీ ▲

పార్టీ మారే ప్రసక్తే లేదు: బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

తాను పార్టీ మారే ప్రసక్తే లేదని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. పార్టీ మారుతున్నట్లు తానెక్కడైనా చెప్పానా..? అని ప్రశ్నించారు. పార్టీ మారుతున్నట్లు వస్తున్న ప్రచారం ప్రతిపక్షాల మైండ్ గేమ్ కూడా కావచ్చని పేర్కొన్నారు. వైసిపి ఆవిర్భావం నుంచి ఉన్నానని, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోనే పని చేస్తానని స్పష్టం చేశారు. అంతకంటే ఎక్కువ మాట్లాడనని, ఒకటి మాట్లాడితే మీరు (మీడియా) మూడు చెబుతారని బాలినేని చమత్కరించారు.

సచివాలయ ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-గిద్దలూరు

విధులకు సరిగా హాజరు కాకుండా అక్రమంగా ప్రజల వద్ద వసూళ్లకు పాల్పడిన సచివాలయ ఉద్యోగిని మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య సస్పెండ్ చేశారు. కమిషనర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏబీఎం పాలెం సచివాలయంలో వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా పనిచేసే గొట్టెముక్కల వెంకటరావు విధులకు సరిగా హాజరు కావడం లేదు. ప్రజల వద్ద వివిధ రూపాలలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు పిర్యాదులు వెల్లువెత్తాయి. పలుమార్లు సంజాయిషీ నోటీసులు పంపారు. అతని నుంచి ఎటువంటి సంజాయిషీ ఇవ్వకపోవడంతో అతడిని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.

ఏసీబీ వలలో ఏరువారిపల్లి వీఆర్‌ఒ

- చాకచక్యంగా పట్టించిన వాలంటీర్
- రూ.21 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వేణుగోపాల్‌రెడ్డి
- ఆయన నివాసంలో 10 ఈ-పాస్‌బుక్‌లు స్వాధీనం

ఏసీబీకి పట్టుబడ్డ వీఆర్‌ఒ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

వాలంటీర్ వద్ద వీఆర్వో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఘటన శుక్రవారం ఉదయం కనిగిరి పట్టణంలోని కందుకూరు రోడ్డులోని కపిల లాడ్జి ఎదురుగా చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. కనిగిరి మండలం, పేరంగుడిపల్లికి చెందిన వీరంరెడ్డి భాస్కర్‌రెడ్డి తన తండ్రి లక్ష్మీరెడ్డికి అజీస్‌పురంలో 2.73 ఎకరాల భూమి ఉండగా మ్యుటేషన్ కోసం ఈ ఏడాది జులై 24న సచివాలయంలో దరఖాస్తు చేశారు. దీనికి సంబంధించి ఏరువారిపల్లి వీఆర్వో కె.వేణుగోపాల్‌రెడ్డిని సంప్రదించగా రూ.30 వేలు ఇస్తేనే చేస్తానని తెలపటంతో రూ.21 వేలకు అంగీకారం కుదుర్చుకున్నారు. కనిగిరి మండలం, గోసులవీడులో వాలంటీరుగా పనిచేస్తున్న భాస్కర్‌రెడ్డి లంచం ఇచ్చేందుకు ఇష్టపడక ఈ నెల 9న ఏసిబిని సంప్రదించారు.

బాధితుడు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వీఆర్వోతో మాట్లాడి బైక్‌పై ఎక్కించుకొని కందుకూరురోడ్డులోని కపిల లాడ్జి వద్దకు తీసుకొచ్చి ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం రూ.21 వేల నగదు అందజేశారు. మారువేషంలో కాపుకాసిన ఏసీబీ అధికారులు వెంటనే వీఆర్వో వేణుగోపాల్‌రెడ్డిని పట్టుకున్నారు. వేణుగోపాల్‌రెడ్డి నగదును కిందపడేసి తప్పించుకొనే ప్రయత్నం చేశారు. ఏసీబీ సిబ్బంది అలర్ట్‌గా ఉండి వీఆర్వోను అదుపులోకి తీసుకుని అక్కడే పరీక్షలు నిర్వహించగా లంచం తీసుకున్నట్లు రుజువైంది. ఏసీబీ అధికారులు వీఆర్వోను కనిగిరి తహశీల్దార్ కార్యాలయానికి తరలించి విచారణ చేపట్టారు. కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేశారు. వీఆర్వో ఉండే ప్రదేశంలో లెక్కలో లేని మరో రూ.32,300 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించే కొద్దిసేపటి క్రితమే ఓ భార్యాభర్తల జంట ఆ నగదును వీఆర్వోకు ఇచ్చి వెళ్లారని ఏసీబీ అధికారులు గుర్తించారు.

వీఆర్వో ఇంటిలోనూ సోదాలు

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరానికి చెందిన వీఆర్వో కె.వేణుగోపాల్‌రెడ్డి ▶ 2లో

వార్షికోత్సవ శుభాకాంక్షలు

43 ప్రజాశక్తి

కార్మికులకు కర్షకులకు- కరదీపిక.. ఉద్యోగ వర్గాలకు-ఉద్యమ బావుటా..
అన్ని వర్గాల ప్రజల అభిమాన పత్రిక.. ప్రజాశక్తి దినపత్రిక...
కరోనా విపత్కర పరిస్థితులను అధిగమించి ...
పాఠకుల అభిమానాన్ని చూరగొంటూ 43 వార్షికోత్సవం
జరుపుకుంటున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు...

రిజస్టరు నెం:189 of 2015 Cell:9849100140

ఫెర్టిలైజర్స్ - పెస్టిసైడ్స్ & సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.
దేసు ప్లాజా, నార్త్ బైపాస్ రోడ్
ఒంగోలు-523002 AP, ప్రకాశం జిల్లా..

దేసు వీరయ్య — ప్రెసిడెంట్
కె.నాగేశ్వరరావు — సెక్రటరీ
ఎల్.రమణారెడ్డి — ట్రెజరర్

అంతా వ్యూహకర్తలదేనా?

(మొదటిపేజీ తరువాయి)

కూడా ఈ బృందాలే తెచ్చాయి. ఫొటోలు, సమాచారం మేమే ఇస్తామంటూ.. మీరు అవసరం లేదని మీడియాను శాసిస్తున్నారు. పార్టీల్లో నేతలపైనా ఈ బృందాలు పలు రకాల సర్వేల పేరుతో మీ పనితీరు మార్చుకోవాలంటూ సూచనలు చేస్తున్నాయి. అక్కడ అలా చేయాలి? ఇక్కడ ఇలా చేయాలంటూ నిత్యం ఏదో తరహా సూచనలు తప్పడం లేదంటున్నారు. వీరి దెబ్బకు కొందరు నేతలు తలలు పట్టుకుంటున్నారు. రెండు పార్టీల్లోనూ ఇదే పరిస్థితి. అధికారం తర్వాత సంగతి.. వీళ్లు చెప్పినట్లు నడుచుకోవాలంటే సమస్యగా మారింది. నాలుగైదు సార్లు గెలిచిన నేతలు కూడా ఇప్పుడు సొంత నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. ఎన్నికల టీములు చెప్పినట్లు వినాల్సిందే. దీంతో క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితికీ, బృందాలు అంచనాలకు తేడాలున్న చోట్ల ఇబ్బందులు వస్తున్నాయి. ఎక్కడా కూడా సొంత నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదు. ప్రజలను తమ వైపు తిప్పుకునే విషయంలోనూ, ఎక్కడ లోటుపాట్లు ఉన్నాయనే విషయాలు గుర్తించడంలోనూ.. అధిగమించాల్సిన అంశాలు ఏమిటనేదీ ఇప్పుడు ఎన్నికల టీములతోనే చేయిస్తున్నారు. ఇక ఈ బృందాలు నియోజకవర్గాల్లో సర్వేలు చేపడుతుంటాయి. జనంలోనే కలిసిపోయి జనం నాడిని తెలుసుకునే పనిలో ఉంటారు. వైసిపి టీములు ప్రభుత్వ పథకాలు ఎలా ఉన్నాయి? లబ్ధిదారుల్లో ఎలాంటి స్పందన ఉంది? ఎమ్మెల్యేల గ్రాఫ్ ఎలా ఉంది? ఇన్‌ఛార్జిల పనితీరు ఎలా ఉంది? అనే అంశాలు రాబట్టుకునే పనిలో ఉన్నాయి. ప్రతిపక్షంలో చూస్తే జనం ఎంత మేరకు గతం కన్నా ఇప్పుడు పార్టీని ఆదరిస్తున్నారు? ప్రభుత్వంపై ఎలాంటి వ్యతిరేకత ఉంది? దాన్ని ఎలా సొమ్ము చేసుకోవాలి? ఏ తరహా సమస్యలపై పోరాటాలు ఆందోళనలు చేపట్టాలనే అంశాలపై అధ్యయనాలు చేయడం పార్టీలకు ఇవ్వడం జరుగుతోంది. ఈ నివేదికల ఆధారంగానే పార్టీల అధినేతలు కూడా జిల్లాల్లో నేతలకు హెచ్చరికలు చేస్తున్నారు. మీ పనితీరు మెరుగపరుచుకోవాలంటూ రాష్ట్రస్థాయి సమీక్షల్లో హెచ్చరిస్తున్నారు. ఈ నివేదికలే కీలకంగా ఉన్నాయి. పార్టీల నుంచి ఇప్పుడు ఎలాంటి సమాచారం సేకరించే పరిస్థితి లేదు. నేతలు తమ గురించి తాము గొప్పలు చెప్పుకున్నా పట్టించుకునే పరిస్థితి కూడా అధిష్టానాల్లో లేదు. ఈ బృందాల పని ఎంతవరకూ చేరిందంటే టిక్కెట్లు ఎవరికి ఇవ్వాలో.. ఎవరికి ఇవ్వకూడదో కూడా నిర్ణయించే స్థాయికి చేరింది. ఇదే ఇప్పుడు నేతల్లో చర్చ సాగుతోంది. తమ భవితవ్యం కూడా సర్వే బృందాల చేతుల్లోనే ఉండటంతో ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిల్లోనూ కలవరం తప్పడం లేదు. తమపై ఏ నివేదిక వెళ్లిందోననే ఉత్కంఠ నేతల్లో ఉంది. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నందున రెండు పార్టీల తరపున సర్వేలు జోరుగా సాగుతున్నాయి. వీటిపైనే ఇప్పుడు అందరూ దృష్టి సారించారు. ఇప్పుడు పార్టీలు తమ భవితవ్యాన్ని మొత్తం ఈ టీముల చేతుల్లోనే పెట్టాయి.

ఏసీబీ వలలో ఏరువారిపల్లి విఆర్ఒ

(మొదటిపేజీ తరువాయి)

నివసిస్తున్న నివాసంలో ఏసిబి ఇన్‌స్పెక్టర్ ఎన్ఎస్ఎస్ పద్మ సోదాలను నిర్వహించారు. అక్కడ వారికి 10 ఈ-పాస్‌బుక్‌లు లభించాయి. ఆ పాస్ బుక్‌లు కూడా గత సంవత్సరాలకు చెందిన పాతవిగా ఏసిబి అధికారులు గుర్తించారు. పాత ఈ-పాస్ బుక్‌లు విఆర్వో ఇంటిలో ఎందుకు ఉన్నాయనే కోణంలో తహశీల్దార్‌ను అడుగగా తమకు తెలియదని ఏసిబి అధికారులకు తెలిపారు. విఆర్వో వేణుగోపాల్‌ను శనివారం నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. దాడుల్లో ఏసిబి ఇన్‌స్పెక్టర్లు పివి స్వర్ణబాబు, సిహెచ్ శేషు, ఏసిబి సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు మెంబర్లుగా ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్: మండలంలోని వెంగనగుంలో 6వ వార్డు, కోయిలం పాడులోని 2వ వార్డు ఏకగ్రీవమైనట్లు ఎంపీడీవో డి ఈశ్వరమ్మ తెలిపారు. చెన్నపునాయునిపల్లిలో 6వ వార్డుకు, వెంగనగుంటలో 6వ వార్డుకు, కోయిలంపాడులో 2వ వార్డుకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్లు స్వీకరించినట్లు తెలిపారు. చెన్నపునాయునిపల్లిలో 5, వెంగనగుంటలో 1, కోయిలం పాడులో 1 నామినేషన్లు రాగా శుక్రవారం నిర్వహించిన స్క్రుటినీలో అన్ని నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు చెప్పారు. దీంతో ఈ రెండు వార్డులు ఏకగ్రీవమయినట్లేనని ఆమె చెప్పారు.

దస్తావేజులు పోయినవి

నా కక్షిదారి అయిన గుర్రంకొండ సంపూర్ణమ్మ భర్త గుర్రంకొండ యేసోబు, చీరాల మున్సిపల్ పరిధిలో గల పేరాల గ్రామ డోరు నెం. 4-1-36, టి.యస్. నెం.9-2రు, 98 చ.గ.లకు సంబంధించిన దస్తావేజు నెం. 826/1990, బుధవారం 20-07-2023వ తేదీన చీరాల మున్సిపల్ ఆఫీసు నుండి కూరగాయల మార్కెట్ వైపుకు బైకు మీద వెళ్ళుచుండగా కవర్లో ఉన్న దస్తావేజులు పోయినవి. దొరికన వారు నాకు కాని, నా క్లయింట్ అయిన గుర్రంకొండ సంపూర్ణమ్మ గారికి సెల్ 9640395074 అందజేయవలసినదిగా కోరు చున్నాము.

ఇట్లు..
పేర్లి సాంబయ్య
న్యాయవాది, శృంగారపేట,
చీరాల, బాపట్ల జిల్లా.
సెల్ : 8886982309

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 42/2022

గొర్లా రాజులు .... వాది
వర్సెస్
పఠాన్ మహబూబ్‌ఖాన్ మరియు ఇతరులు ...... ప్రతివాదులు

టు,
పఠాన్ ఖలీమా, భర్త: పఠాన్ ఖరీమ్‌ఖాన్ (డి3)
డోర్ నెం: 2-190, గొర్లగడ్డ వీధి,
మార్కాపురం పోస్టు మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఓఎస్ నెం: 42/2022లో కోర్టు వారు ప్రతివాది నెం: 3కు నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 18-09-2023న ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 18-09-2023 — బి.కాశయ్య
మార్కాపురం — అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO 71/2023

కూరాకు శ్రీనివాసరావు ..వాది
వర్సస్
సారె మల్లేశ్వరి .. ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
సారె మల్లేశ్వరి భర్త రంగనాయకులు,
డోర్ నెం.5-12-118/B, షాజ్ నగర్,
కొంగలవీడు రోడ్, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలము, ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 18-08-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 11-08-2023 — ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ. నెం: 126/2022
ఇన్
ఓ.ఎస్ నెం: 42/2022

గొర్లా రాజులు ... పిటీషనర్
వర్సెస్
పఠాన్ మహబూబ్‌ఖాన్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,
పఠాన్ ఖలీమా, భర్త: పఠాన్ ఖరీమ్ ఖాన్ (ఆర్3)
డోర్ నెం: 2-190, గొర్లగడ్డ వీధి,
మార్కాపురం (పోస్టు మరియు మండలం)
ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.ఎ. నెం: 126/2022 ఇన్ ఓ.ఎస్. నెం: 42/2022లో కోర్టు వారు రెస్పాండెంట్ నెం: 3కి నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 18-09-2023న ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 18-09-2023 — బి.కాశయ్య
మార్కాపురం — అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.NO:114/2023
IN
O.S.NO: 71/2023

కూరాకు శ్రీనివాసరావు .. పిటిషనర్ / వాది
వర్సస్
సారె మల్లేశ్వరి .. రెస్పాండెంట్/ప్రతివాది

To,
రెస్పాండెంట్ / ప్రతివాది చిరునామా
సారె మల్లేశ్వరి భర్త రంగనాయకులు,
డోర్ నెం.5-12-118/B, షాజ్ నగర్,
కొంగలవీడు రోడ్, గిద్దలూరు టౌన్,
గిద్దలూరు మండలము, ప్రకాశం జిల్లా

పై నెంబర్ పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు తాలూకు బాకీ రాగోరి దావా దాఖలు చేసి అందులో I.A.NO 114/2023 లో నీకు చెందినటువంటి దావా షెడ్యూల్ ఆస్థిని జడ్జిమెంట్ కంటే ముందే అటాచ్‌మెంట్ (Attachment before Judgement) కోరుతూ పిటిషన్ దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం సదరు I.A.NO 114/2023 పిటిషన్ లో మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 18-08-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 11-08-2023 — ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
పిటిషనర్ / వాదిపరం అడ్వకేట్స్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.113/2011

పందీటి వెంకటసుబ్బయ్య ....వాది
వర్సెస్
చట్టి రంగయ్య చనిపోతే ఆయన వారసులు కలువ చెన్నమ్మ(డైడ్) కలువ రమణ వగైరాలు ..... ప్రతివాదులు

టు,
7వ ప్రతివాది
చట్టి స్వర్ణలత భర్త లేట్ చట్టి రంగయ్య
హిందు, జిరాయితీ, వయస్సు సుమారు 60సం॥లు,
8వ ప్రతివాది
చట్టి విశ్వేశ్వరరావు తండ్రి లేట్ చట్టి రంగయ్య
హిందు, జిరాయితీ, వయస్సు సుమారు 38సం॥లు,
9వ ప్రతివాది
శెట్లం ఉమాదేవి భర్త శెట్లం వీర రంగయ్య
హిందు, గృహిణి, వయస్సు సుమారు 48సం॥లు,
10వ ప్రతివాది
శెట్లం ఉషారాణి భర్త శెట్లం శ్రీనివాసులు
హిందు, గృహిణి, వయస్సు సుమారు 43 సం॥లు,
7 నుండి 10 ప్రతివాదులది అందరిది నివాసం:
1వ వార్డు, చిన్నకంభం గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా ప్లయింటు పరిహారం రాగోరి మీ వగైరాలపై దావా దాఖలు చేసినందు, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 24-08-2023వ తేది యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం 10:30ని॥లకు నీవు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకోవలయును. లేనిచో నీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడుని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //
గిద్దలూరు
తేది : 11-08-2023
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాదితరుపు అడ్వకేట్
గిద్దలూరు.
సెల్ నెం.9866882586

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO : 267/2020

చేగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి .....వాది
వర్సస్
బోగిశెట్టి వెంకటేశ్వర్లు ... ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
బోగిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి చిన్నయ్య,
సాయిబాబా గుడి వెనుక, కూరగాయల మార్కెట్ దగ్గర, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 29-08-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 11-08-2023 — ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

పురపాలక సంఘ కార్యాలయము
అద్దంకి

ఆర్.ఓ.సి.నెం:504/2023/ఇ1 — తేది : 11.08.2023

బహిరంగ వేలం ప్రకటన

అద్దంకి పురపాలక సంఘం పరిధిలో బంగ్లా రోడ్డు నుండి నామ్ రోడ్డు వరకు రహదారి విస్తీరణ చేయడం జరిగినది. సదరు రహదారి నందు 17 నెంబర్లు వేప చెట్ల రోడ్డుకు అడ్డముగా ఉన్నందున సదరు 17 నెంబర్ల గల వేప చెట్లు వాహనాల రాకపోకలకు అంతరాయముగా ఉండి ఇబ్బందిగా ఉన్నందున సదరు 17 నెంబర్ల గల వేప చెట్లను తొలగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ROC. NO.411/2023/S3/, తేది : 03-08-2023 మేరకు వేలం పాట వేయుటకు గాను సర్కారు వారి పాట క్యూబిక్ మీటరకు రూ. 1375/- లు అందుపై బంగ్లా రోడ్డు నుండి నామ్ రోడ్డు వరకు ఇరువైపుల గల 17 నెంబర్ల వేపచెట్లను తొలగించి తీసుకొని వెళ్ళుటకు గాను తేది. 17-08-2023, గురువారం ఉదయం గం 11:30 నిమిషములకు పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించబడును. వేలం యందు పాల్గొనువారు ధరావత్తు క్రింద రూ 2000/- లు (అక్షరాల 2000 రూపాయలు) ముందుగా చెల్లించి ఆధార్ కార్డు నకలు దాఖలు చేసి పాట యందు పాల్గొనువలయును. ఇతర వివరములను ఆఫీసు పని చేయు సమయంలో ఇంజనీరింగ్ విభాగమునందు తెలుసుకొనవచ్చును.

కమీషనర్
అద్దంకి పురపాలక సంఘం

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XXIV ADDL. CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD

MV OP.No. **2686** of **2021**

Between:
N. Dhanamma and others ... Petitioners
and
To
T. Babulla and others ...Respondents

N. Leelamma W/o. Bhaskar, R/o. Akaveedu Village, Racherla Mandal, Prakasam Dist. - 23372. (Respondents No.3)
N. Bhaskar S/o. Kotaiah, R/o. Akaveedu Village, Racherla Mandal, Prakasam Dist. - 23372. (Respondents No.4)

Take Notice that the above case is posted on 30.08.2023 at 10:30 a.m. for your appearance either personally or through an advocate. If you fail to appear, you will be set ex-parte and the matter will be decided as per the material available on record.

(BY ORDER OF THE COURT)
P.RAMAKRISHNA REDDY
Advocate
Hyderabad
prkreddy. advocate@gmail.com
Hyderabad,
Dt.27.07.2023

త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి: కలెక్టర్

ప్రజాశక్తి-కొండపి

మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చూడాలని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం హౌసింగ్‌డే కార్యక్రమంలో భాగంగా పెరిదేపిలోని హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెరిదేపిలో 56 లే అవుట్లు ఉండగా అందులో 19 బేస్‌మట్టంలో, 4 స్లాబ్‌లో ఉన్నాయని తెలిపారు. 12 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని అన్నారు. మిగిలినవి 21 ఇళ్ల పట్టాలలో ఎటువంటి పనులు ఎందుకు చేయలేదని లబ్ధిదారుతో మాట్లాడారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఆర్థిక ఇబ్బందులు ఉండడం వలన నిర్మాణం చేపట్టలేదని త్వరలో వాటి పనులు మొదలు పెడతామని తెలపడం జరిగింది. ముందుగా వసుధకు వందనం కార్యక్రమం పెరిదేపిలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఆ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వీరజవాను మోటా ఆంజనేయులు తల్లి జానకమ్మను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సుబ్బారావు, ఆర్‌జేడి సుబ్బారావు, మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, తహశీల్దారు పి సింగారావు, ఎంపిడివో రమణమూర్తి, పంచాయతీరాజ్ డిఈ జయరవిబాబు, మండలంలోని అధికారులు, గ్రామ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజల బాగోగులే సిఎం జగన్ లక్ష్యం: కుందురు

ప్రజాశక్తి-మార్కాపురం

రాష్ట్ర ప్రజల బాగోగులే సిఎం జగన్‌మోహన రెడ్డి లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలోని 16వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ పార్టీలు, కులం, మతం సిఎం జగన్ చూడటం లేదన్నారు. అర్హత ఉన్న వారందరికీ ఇంటికి సంక్షేమ పథకాలు వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. గడప గడపలో భాగంగా ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ఇంటింటా ప్రజలను కలుసుకున్నారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిల్ వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, కౌన్సిలర్లు డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, దొడ్డా భాగ్యలక్ష్మి, టి రంగలక్ష్మి, కశ్శెట్టి నగేష్‌కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, వైసిపి నాయకులు షేక్ కరీంబాషా, ఖాలీద్, మహిళా నాయకురాలు రోజ్ లిడియా తదితరులు పాల్గొన్నారు.

గడప గడపలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

కెవి పాలెంలో 'నాభూమి-నాదేశం'

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలోని కెవి పాలెంలో నాభూమి- నాదేశం కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు మొక్కలు నాటారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన గాలి, సారవంతమైన భూమి భావితరాలకు అందించడమే లక్ష్యంగా మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పమిడి వెంకటేశ్వర్లు, తహశీల్దారు పిన్నిక మధుసూదనరావు, ఎంపిడిఓ రాఘవేంద్ర, ఏపిఓ రాఘవ, ఎర్రగుంట్ల మోహనరావు, వసంతరావు, శ్రీను, కౌశిక్, శంకర్, చంచారావు, గోవిందు పాల్గొన్నారు.

స్థూపం ఆవిష్కరిస్తున్న ఎంపిపి శ్రీనివాసరావు, చిత్రంలో తహశీల్దార్ మధు

జిల్లా కోశాధికారిగా 'ఉమాదేవి'

ప్రజాశక్తి-మార్కాపురం

ఆర్యవైశ్య మహిళా విభాగం జిల్లా కోశాధికారిగా మార్కాపురం పట్టణానికి చెందిన సూరె ఉమాదేవి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉమాదేవికి ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది. ఉమాదేవి నియామకం పట్ల పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు అభినందనలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-అద్దంకి: బొలెరో వాహనం ద్విచక్ర వాహనదారుడుని అతివేగంగా ఢీ కొట్టిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని సాధునగర్ జంక్షన్ వద్ద ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడు కొమ్మినేనివారిపాలేనికి చెందిన ఎస్‌కె మీరావలి అనే వ్యక్తిగా గుర్తించారు. అద్దంకి పట్టణానికి వచ్చి వ్యక్తిగత పనులు చూసుకుని తిరిగి స్వగ్రామం వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నరసరావుపేటకు తరలించారు.

శక్తివంతమైన జిల్లాగా బాపట్ల

(మొదటిపేజీ తరువాయి)

జరిగిందన్నారు. బాపట్ల పట్టణంలో సుమారు 3 వేల మందికి జగనన్న కాలనీల్లో గృహాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలో ప్రధాన రహదారిని ఇంజనీరింగ్ కళాశాల నుంచి మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు రూ.80 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. 2025 నాటికి మెడికల్ కళాశాలను పూర్తి చేసి.. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించే కృషి జరుగుతోందని తెలిపారు.

పత్రికా రంగంలోనే ప్రజాశక్తికి ప్రత్యేక స్థానం

కెఎస్ లక్ష్మణరావు, శాసనమండలి సభ్యులు

ప్రజల పక్షాన ఉన్న ప్రజాశక్తి దినపత్రిక నేడు శక్తివంతమైన పత్రికగా రూపుదిద్దుకుందని శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపై ఏ పత్రికా వాస్తవాలను వెల్లడించలేదని, కేవలం ప్రజాశక్తి మాత్రమే పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అండగా నిలిచిందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై ప్రధాన పత్రికలు కనీసం ఒక్క కథనమైనా ప్రచురించలేదన్నారు. దీన్ని బట్టి ప్రజల పక్షంగా ఉన్న పత్రిక ఏదో అర్థమవుతుందన్నారు. ఒక రోజంతా బాపట్ల జిల్లా అభివద్ధిపై సెమినార్ జరగాల్సిన అవసరం ఉందన్నారు. నీటిపారుదల, పరిశ్రమలు, వైద్యం, విద్యపై సెమినార్ పెట్టాలన్నారు. బాపట్ల వైద్య కళాశాలకు సంబంధించి ముందుగా 300 పడకల ఆసుపత్రి నిర్మాణం జరగాలన్నారు. కౌలు రైతులు అత్యధిక శాతం ఉన్న ఏకైక జిల్లా బాపట్ల అన్నారు. కౌలు రైతులకు సంబంధించిన అనేక సమస్యలపై పోరాటం చేయాలన్నారు. బాపట్ల జిల్లాకు విశాలమైన డెల్టా ప్రాంతం ఉంది. ఒక పక్క జిల్లాలోని వేమూరు నియోజకవర్గంలోనే 80 శాతం కౌలు రైతులు ఉన్నారని చెప్పారు. జిల్లాలో చీరాల, రేపల్లె, బాపట్ల పట్టణాలు మినహా మిగిలిన ప్రాంతమంతా గ్రామీణ ప్రాంతంగానే ఉందన్నారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన బాపట్ల జిల్లాలో పెద్ద ఎత్తున వ్యవసాయ రంగానికి అవసరమైన నీటిపారుదల ఇతర సౌకర్యాలపై అభివద్ధిపై చర్చ జరగాలన్నారు. గుంటూరు ఛానల్ పొడిగింపుతో బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో వేల ఎకరాలకు మేలు జరుగుతుందన్నారు. అదేవిధంగా కోరిశపాడు లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ విధమైన అంశాలపై సమగ్ర సమీక్ష జరగాలని అన్నారు. బాపట్ల లో ప్రభుత్వ పీజీ సెంటర్ ఏర్పాటు చేసి దాన్నే విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకునే విధంగా కషి జరగాలన్నారు. ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల కోసం డిమాండ్ చేయాలన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, ప్రభుత్వ విద్యాసంస్థలు ఈ ప్రాంతంలో ఏర్పడాలన్నారు. 300 పడకల ఆసుపత్రి నిర్మించి వైద్య కళాశాలకు అనుబంధంగా నెలకొల్పాలన్నారు. అనేక రంగాలపై సమీక్ష జరగాలని ఉపాధి, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల అభివద్ధి కోసం స్థాయి సమీక్షలు నిర్వహించాలన్నారు.

పర్యాటక రంగ అభివద్ధిని ప్రోత్సహించాలి..

చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు

బాపట్ల జిల్లా సమగ్రాభివృద్ధి కోసం జిల్లాలో పర్యాటక రంగం అభివద్ధిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో ఉన్న సముద్రతీర ప్రాంతాన్ని పర్యాటకరంగం కోసం సద్వినియోగం చేసుకోవడం ద్వారా మరింత అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. వాడరేవు, చిలకలూరిపేట, నరసరావుపేట, పిడుగురాళ్ల రహదారిని అరులైన్ల రోడ్డుగా ఏర్పాటు చేయడం ద్వారా రవాణా వ్యవస్థ పుంజుకుంటుందన్నారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధితో పాటు పట్టణాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన జరగాల్సి ఉందన్నారు. మురుగునీటి పారుదల వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. చీరాల కుందేరును రూ.70 కోట్లతో ప్రక్షాళనకు శ్రీకారం జరిగిందన్నారు. బాపట్ల, చీరాల పట్టణాలను అభివద్ధి చేసి జంట నగరాలుగా రానున్న రోజుల్లో తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. జిల్లా అభివద్ధికి మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రజాశక్తి కషిలో తాము భాగస్వాములమవుతామని, ప్రజాశక్తికి సహకారం అందిస్తామని చెప్పారు.

బాపట్ల సమగ్రాభివద్ధిపై లోతైన చర్చ జరగాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

బాపట్ల జిల్లా అభివద్ధిపై లోతైన సమీక్ష జరగాల్సి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. గడిచిన 15 ఏళ్ల కాలంలో రైతులకు చెందిన భూములను వాన్‌పిక్ స్వాధీనం చేసుకున్న కారణంగా తీవ్ర-నష్టం వాటిల్లిందన్నారు. తమ భూముల పరాధీనం కారణంగా తీర ప్రాంత గ్రామాల రైతులు, మత్స్యకారులు రూ.18 వేల కోట్ల వరకు నష్టపోయారన్నారు. ఈ విధమైన సమస్యలను ప్రజాశక్తి పత్రిక వెలుగులోకి తేవాలన్నారు. ప్రజల సమస్యలే ప్రధాన ఎజెండాగా ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. బాపట్ల జిల్లా అభివద్ధి ప్రధాన అజెండాతో పెద్దఎత్తున జిల్లా వ్యాప్తంగా చర్చలు జరగాలన్నారు. అందులో భాగంగా ప్రజాశక్తి బాపట్లలో జిల్లా అభివద్ధిపై సమగ్ర చర్చా వేదిక నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇదే విధమైన ఒరవడిని కొనసాగిస్తూ ప్రజాశక్తి మరింత ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని అన్ని రంగాల పై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు.

బాపట్ల జిల్లా విలేకరి ఎన్.జయప్రకాష్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎమ్ఎల్‌వి ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జడ వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి.సాయిబాబు, ప్రైవేటు విద్యాసంస్థల బాపట్ల డివిజన్ అధ్యక్షులు ఆదెళ్ళ విజయకుమార్, నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందార్, సర్పంచ్‌ల సంఘం నేత టి.కష్ణమోహన్, జనవిజ్ఞాన వేదిక నాయకులు వై.భాస్కరరావు, సిపియం నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య, చీరాల మున్సిపల్ కౌన్సిలర్లు జగదీష్, గుంటూరు ప్రభాకరరావు, చీరాల మున్సిపల్ డివిజన్ అధక్షులు షేక్ రియాజ్, జిల్లా రైతుసంఘం అధ్యక్షులు తల్లపనేని రామారావు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మహిళ మృతి

ప్రజాశక్తి-బల్లికురవ రూరల్

పిడుగుపాటుకు గురై.. మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని కొమ్మినేనివారిపాలెంలో శనివారం జరిగింది. కొమ్మినేనివారిపాలెంకు చెందిన మన్యం చిన్నమ్మాయి(53) శుక్రవారం మధ్యాహ్నం పొలంలో తోటి కూలీలతో కలిసి బీరకాయలు కోస్తోంది. చిరుజల్లులతో పాటు అక్కడ పిడుగు పడటంతో చిన్నమ్మాయి ఒక్కసారిగా కుప్పకూలిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. ఎస్ఐ ఉన్నం వేమన కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని చక్రాయపాలెం-శాంతి నగర్ గ్రామాల మధ్యలో డివైడర్ మీద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడిఉంది. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. శరీరంపై తీవ్ర గాయాలు ఉన్నట్లు గుర్తించారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి హత్య కేసులో తనయుడు అరెస్ట్

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసులో నిందితుడు మద్దిన అంజయ్యను పర్చూరు పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడికి పర్చూరు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా పర్చూరు పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించారు. మార్టూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ టి ఫిరోజ్ కేసు వివరాలను వెల్లడించారు. పర్చూరు మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన మద్దిన పేరమ్మ 2023 ఆగస్టు 5న సాయంత్రం 4 గంటల సమయంలో తన ఇంటిలో ఉండగా, ఆమె చిన్న కుమారుడు అయిన మద్దిన అంజయ్య వచ్చి ఆమె పేరు మీద ఉన్న 2 ఎకరాల పొలాన్ని తన పేరు మీద రాయమని గొడవపడినా రాయకపోవడంతో పాటు ఆమెకు ఇవ్వవలసిన 4 లక్షల రూపాయల డబ్బులను ఇవ్వాలని ఒత్తిడి చేస్తుండడంతో ఆమెను చంపాలని నిర్ణయించుకున్నాడు. ఈ ఉద్దేశంతోనే ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. కత్తితో గాయపరిచి ఆమె కేకలు వేయడంతో అక్కడ నుంచి పారిపోయాడు. రక్తగాయాలతో ఉన్న పేరమ్మను చీరాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి సంబంధించి పర్చూరు ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, పేరమ్మ చికిత్స పొందుతూ 2023 ఆగస్టు 8న మృతి చెందింది. దీంతో హత్యాయత్నం కేసును హత్య కేసుగా పర్చూరు ఎస్ఐ మార్పు చేశారు. శుక్రవారం ఉదయం పర్చూరులోని వై జంక్షన్ వద్ద నిందితుడిని అరెస్ట్ చేశారు. పర్చూరు న్యాయస్థానం ముందు హాజరు పరచగా, జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు.

ఘర్షణకు పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

ఈ నెల 9వ తేదీన మండల పరిధిలోని నాయుడుపల్లె గ్రామంలో పాత కక్షల నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకొని ఒక వర్గం వారి ఇంటికి నిప్పు పెట్టడమే కాకుండా ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేసిన ఘటన పాఠకులకు విదితమే. ఈ ఘటనలో త్రీవ గాయాలపాలై మార్కాపురం ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడైన నిశనం నగేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసిన గ్రామీణ పోలీసులు సేష్టన్ ఎస్‌హెచ్‌ఒ శిక్షణ ఐపీఎస్ అధికారి అంకిత సురానా మహావీర్ పర్యవేక్షలో గ్రామీణ ఎస్ఐ ఎస్ వెంకటేశ్వరనాయక్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి నిందితులైన ఎ1 కోట్ల చిన్న నాగమ్మ, ఎ2 కోట్ల పున్నయ్య, ఎ3 కోట్ల చిన్నబాబు, ఎ4 కోట్ల అఖిల్, ఎ5 కోట్ల పూజ, ఎ6 కోట్ల భాస్కర్, ఎ7 కోట్ల రవి, ఎ8 కోట్ల మల్లమ్మ, ఎ9 కోటల్ సలోమి, ఎ10 కోట్ల యేసు మరియమ్మ, ఎ11 కోట్ల ఎస్తేరు రాణి ఆలియాస్ సలోమి ఎ12 కటికల విశ్రాంతమ్మలను అరెస్ట్ చేసి మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి ఎస్ కరిముల్లా నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించారు.

వరినాట్లు వేస్తున్న ఎంపి మోపిదేవి వెంకటరమణ

వరి నాట్లేసిన మోపిదేవి

ప్రజాశక్తి - నగరం

జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని పరిశావారిపాలెంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను సీఎం జగన్ అమలు చేస్తున్నారని చెప్పారు. పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మోపిదేవి రాజీవ్, ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, ఎంపిటిసి కరీం, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎఇ రమేష్ బాబు పాల్గొన్నారు.

జస్టిస్ లక్ష్మణరెడ్డిని కలిసిన ఎస్‌పి వకుల్ జిందాల్

లోకాయుక్త ఛైర్మన్‌ను కలిసిన ఎస్పీ

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

లోకాయుక్త చెర్మన్, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి లక్ష్మణరెడ్డి బాపట్ల వచ్చిన సందర్భంగా బాపట్ల ఎస్పీ వకుల్ జిందాల్ మర్యాద పూర్వకంగా కలిశారు. మండలంలోని పాండురంగాపురం నందు జస్టిస్ లక్ష్మణారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. జస్టిస్ లక్ష్మణారెడ్డి వ్యక్తిగత పనిపై ఇక్కడకు విచ్చేసినట్లు సమాచారం.

ఎరువుల గోడౌను ప్రారంభం

ప్రజాశక్తి - కారంచేడు

కారంచేడు చిన్నవంతెన సెంటరులో పంచాయతీ సొసైటీ గోడౌన్ శుక్రవారం ప్రారంభించారు. కారంచేడు సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఎరువుల గోడౌన్‌ను డిసిఓ కెవి రామారావు, ఏడిఏ ఎన్ మోహనరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్ కుంభ రాఘవయ్య, సెక్రటరీ సురేష్, పిఏసిఎస్ ఛైర్మన్ పులిగంగరాజు, డైరెక్టర్లు శ్రీకాంత్, స్వర్ణ శ్రీనివాసు, కారంచేడు వైసిపి అధ్యక్షులు పాపారావు పాల్గొన్నారు.

వాకర్స్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - చీరాల

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వైసిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వి అమృతపాణి అన్నారు. అసోసియేషన్ కార్యదర్శి పోలుదాసు రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రామకృష్ణ ఆర్థికసాయంతో కోటయ్య అనాధ వృద్ధాశ్రమానికి, చైతన్య మనోవికాస కేంద్రానికి బియ్యం, బిస్కెట్ ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ, అమరా వీరాంజనేయులు, బదిరి, సుభాషిణి పాల్గొన్నారు.

12 నామినేషన్లు తిరస్కరణ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నపేట పంచాయతీలో 6, 10వార్డులకు జరగనున్న ఉప ఎన్నికలకు దాఖలైన 16నామినేషన్లలో 12నామినేషన్లు చెల్లవని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ ఐ కాశీవిశ్వనాథం శుక్రవారం తెలిపారు. చెల్లుబాటు అయ్యే నామినేషన్లలో ఆరో వార్డులో పొట్లూరి మహాలక్ష్మయ్య, కొమరగిరి శ్రీనివాసరావు, 10వ వార్డులో గౌరాభక్తుని నాగరాజుకుమారి, గౌరభక్తుని ఎల్లమంద ఉన్నట్లు తెలిపారు.

సమాజాన్ని మేల్కొలిపే దిశగా 'ప్రజాశక్తి'

సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రఘుపతి

సభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

ఎంఎల్‌ఎకు పుస్తకం బహుకరిస్తున్న ప్రజాశక్తి బాపట్ల డివిజన్ ఇన్‌ఛార్జి రమేష్

జెజెనంకు పుస్తకం బహుకరిస్తున్న ప్రజాశక్తి మేనేజర్ ఎంఎల్‌వి ప్రసాదరావు

ప్రజాశక్తి - బాపట్ల ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ సభ పట్టణంలోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించారు. భక్తు హాజరైన పలువురు వక్తలు ప్రజాశక్తి పత్రిక విశిష్టతపై మాట్లాడారు. వారి మాటల్లోనే..

నిబద్ధతకు నిష్పక్షగా వార్తల ప్రచురణకు ప్రత్యేక కథనాలకు జాతీయ అంతర్జాతీయ విశ్లేషణలకు ప్రజాశక్తి దినపత్రిక పెట్టింది పేరు. అంతటి శక్తివంతమైన ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం నిర్వహించుకోవడం అభినందనీయం. పత్రికా రంగంలో పాత్రికే యునిగా నిబద్ధతకు మారుపేరైన కాటంరాజు రామారావును ఈ మనమందరం గుర్తు చేసుకోవాలి. **ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు.**

జిల్లా కేంద్రమైన బాపట్లలో ప్రభుత్వ విశ్వవిద్యాలయం కోసం పోరాడాలి. విద్యాపరంగా బాపట్ల మంచి పేరు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉన్నత కళాశాలలు, విశ్వవిద్యాలయాల కోసం పోరాడాలి. విద్యాపరంగా ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచి కృషి చేయాలి. బాపట్ల జిల్లా అభివృద్ధికి మరింత చర్చ జరగాలి. **ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య**

ఎన్ని పత్రికలు ఉన్న సమాజాన్ని మేలుకొలిపే దిశగా ప్రజాశక్తి ముందుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మతతత్వాన్ని రెచ్చగొడుతున్న నేపథ్యంలో ఆ పార్టీల ఎత్తులను చిత్తు చేసి ప్రజా పోరాటంలో ప్రజాశక్తి అవసరం ఉంది. అందుకు ప్రజలు ప్రజాశక్తిని మరింతగా ప్రోత్సహించి ఆదరించాలి. **షేక్ రియాజ్, చీరాల మున్సిపల్ వార్డు వైసిపి ఇన్‌ఛార్జి**

యుటిఎఫ్ బలోపేతానికి ప్రజాశక్తి కృషి అభినందనీయం. బాపట్ల జిల్లా అభివృద్ధిలో భాగ స్వామ్యం అవుతున్న ప్రజాశక్తిని ప్రతి ఒక్కరు ఆదరించి ముందుకు తీసుకెళ్లాలి. చందాదారులను చేర్పి ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. **జడ వినయ్ కుమార్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు**

అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజాశక్తి అక్షర గళంతో ప్రజా సమస్యలపై ముందుకెళుతోంది .దాంతోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాశక్తి చేస్తున్న కృషి అభినందనీయం. పత్రికా రంగంలో ప్రత్యేక ఒరవడిని కొనసాగిస్తూ ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న ప్రజాశక్తికి అభినందనలు **చీరాల మున్సిపల్ కౌన్సిలర్ జగదీష్**

కమ్యూనిస్టు పత్రికగా పేరు ఉన్న ప్రజాశక్తి ప్రజా బహుళ్యంలో ఆంతర్యా గమైంది. జిల్లా కేంద్రమైన బాపట్లలో ప్రజాశక్తిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. **వై భాస్కరరావు జనవిజ్ఞాన వేదిక నాయకులు**

రైతు సమస్యలపై నిరంతరం పోరాటం ప్రజాశక్తి కృషి అభినందనీయం. బాపట్ల జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజాశక్తికి ప్రజల సహకారం అవసరం. **జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామారావు**

ప్రజాశక్తి పత్రిక కథనాలు ప్రజా సమస్యలపై ప్రతిబింబిస్తున్నాయి. ప్రతి ఒక్కరు జిల్లాలో ప్రజాశక్తిని మరింతగా ముందుకు తీసుకెళ్లాలి. **యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు**

ప్రజాశక్తి పత్రికను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉంది. బాపట్ల సమగ్ర అభివృద్ధికి పునాదులు వేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. నేటి మన కృషి ఫలితమే రేపటి తరాలకు బంగారు బాటగా నిలవాలి. ఆ దిశగా జిల్లా అభివృద్ధికి ఆలోచనలు సమిష్టిగా జరగాలి. **సర్పంచ్‌ల సంఘ నేత టి కృష్ణమోహన్**

ఇతర పత్రికలతో పోటీ పడుతూ ప్రజాహిత కార్యక్రమాలకు ముందుండి నడిపిస్తున్న ప్రజాశక్తి కి ప్రత్యేక స్థానం ఉంది. బాపట్ల జిల్లా అభివృద్ధి మహా యజ్ఞంలో ప్రజాశక్తి సిబ్బంది యాజ మాన్యం కృషి ఎంతో అభినందనీయం. **చీరాల మున్సిపల్ కౌన్సిలర్ గుంటూరు ప్రభాకర రావు**

పాత్రికేయుల పాత్ర ప్రధానమైంది

ప్రజాశక్తి విలేకరుల పాత్ర కీలకమైంది. పోలీసు, న్యాయ, సామాజిక వ్యవస్థల కంటే విలేకరులు విలువ కలిగి ఉండాలి. కార్పొరేట్ సంస్థల మధ్యలో ప్రజాశక్తి వార్తా కథనాలు వాస్తవాలకు దగ్గరగా ఉన్నందునే ప్రజల్లో ఆదరణ లభిస్తుంది. **నల్లమోతు వారి పాలెం ఎంపీటీసీ తెంద్ర సాంబశివరావు.**

గతంలో ప్రైవేట్ స్కూల్స్ లేవు. నేడు ప్రైవేట్ స్కూల్స్ ఆవశ్యకత ఎంతైనా ఉంది. జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల్లో తో పాటు విద్యారంగంపై సమీక్ష జరగాల్సిన అవసరం ఉంది.జిల్లా అభివృద్ధిపై తన వంతు కృషి చేస్తున్న ప్రజాశక్తి కి పూర్తి సహకారం అందిస్తాం.**ప్రైవేటు విద్యాసంస్థల బాపట్ల డివిజన్ అధ్యక్షులు ఆదెళ్ళ విజయకుమార్**

జిల్లాలో 75 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. పొగాకు, నూలు మిల్లులు, గ్రానైట్ పరిశ్రమలు ఉన్నాయి. కార్మికుల కోసం ఈఎస్ఐ ఆసుపత్రి అవసరం ఉంది. జిల్లాలో ఆక్వా పరిశ్రమ రాబోయే కాలంలో మరింతగా అభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పి ఈరంగాన్ని మరింత బలోపేతం అయ్యేలా అభివృద్ధి చేయాలి. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజాశక్తి తరహాలో సమిష్టి కృషి జరగాలి. **సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్**

అసైన్డ్ భూములపై పోరాటం చేయాలి

జిల్లాలో ఉన్న అసైన్డ్ భూములు పేదలకు చెందేలా పోరాటం చేయాలి. ప్రభుత్వం అసైన్ భూముల చట్టాన్ని తెచ్చింది. వ్యవసాయ కార్మిక సంఘాలు దీనిపై ఉద్యమించాలి. వరద ముంపు ప్రాంతమైన బాపట్ల ప్రాంతాన్ని ముంపు బారి నుండి కాపాడే అంశాలపై జిల్లా అభివృద్ధి చర్చల్లో అంశంగా చేర్చాలి. **సిపియం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు**

బిఎల్‌ఒలతో వీడియోకాన్ఫరెన్స్

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ఓటర్ల వెరిఫికేషన్‌పై బాపట్ల కలెక్టర్ రంజిత్‌బాష వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 20లోపు ఇంటింటి ఓటర్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. పారదర్శకంగా ఓటర్ల వెరిఫికేషన్ చేయాలని అన్నారు. ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చేయాలని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ కు తహశీల్దారు పి బ్రహ్మయ్య, మండలంలోని బిఎల్‌ఒలు, సూపర్వైజరులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యతతో జిమ్ నిర్మించాలి

ప్రజాశక్తి - చీరాల

పనులు పరిశీలిస్తున్న బలరాం

ఎన్ఆర్ అండ్ పీఎం హై స్కూల్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మిస్తున్న జిమ్ భవనాన్ని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. 31వ వార్డులో పనులతోపాటు ఎన్ఆర్పిఎం పాఠశాల్లో రూ.15లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న జిమ్ భవనాన్ని పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ ఏసయ్య, ఏఈ కట్టా రవి పాల్గొన్నారు.

కొరిశపాడు ఎత్తిపోతల పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

ఆగిపోయిన యర్రం చినపోలిరెడ్డి కొరిశపాడు ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయాలని ఎంఎల్‌సి కేఎస్ లక్ష్మణరావు కోరారు. శుక్రవారం కొరిశపాడు రైతులతో కలిసి కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2007లో రాజశేఖరరెడ్డి ప్రభుత్వ హయాంలో రూ.1.77 కోట్ల అంచనాలతో ఈ ప్రాజెక్టు డిజైన్ చేయడం జరిగింది. అప్పటి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏపీ రైతు సంఘం బాపట్ల శాఖ కార్యదర్శి తల్లనేని రామారావు, కొల్లా సుబ్బారావు, అనుబోలు ప్రభాకర్ రావు, బొంతు పూర్ణచంద్రరావు ,పూనాటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల

బాపట్లలో పీజీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆర్య కోరారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఎంఎల్ఎ కోన రఘుపతి, ఎంఎల్‌సి కె ఎస్ లక్ష్మణరావుకు వినతి పత్రం అందజేశారు. బాపట్ల జిల్లా కేంద్రంలో నాగార్జున యూనివర్సిటీకి అనుబంధంగా పిజి సెంటర్, ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ పాటికే ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థలకు సొంత భవనాలు నిర్మించాలని కోరారు. అన్ని విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని ఆర్య కోరారు.

సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలి

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు

సిపిఆర్‌పై అవగాన కల్పిస్తున్న వైద్యులతో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

ప్రజాశక్తి-మార్కాపురం

వయసుతో నిమిత్తం లేకుండా ఇటీవల కాలంలో గుండెపోటు వస్తుందని, గుండెపోటు వచ్చిన సమయంలో కార్డియో, పల్మనరీ, రిససిటేషను (సిపిఆర్) ప్రక్రియ చాలా అవసరమని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు పేర్కొన్నారు. ఈ ప్రాథమిక ప్రక్రియ ద్వారా కొంత వరకు గుండెపోటు వచ్చిన వ్యక్తిని కాపాడుకునే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. మార్కాపురం సమీపంలోని దేవరాజుగట్టు వద్దగల కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఉచిత 'నేషనల్ బేసిక్ లైఫ్ సపోర్ట్'తో పాటు కార్డియో, పల్మనరీ రిససిటేషను పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. సొసైటీ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా హైదరాబాద్‌కు చెందిన అపోలో హాస్పిటల్ అత్యవసర వైద్యులచే ఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఛైర్మన్, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు మాట్లాడుతూ గుండెపోటుతో అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడుపై సిపిఆర్ ఎలా చేయాలో విద్యార్థులు ముందుగా అవగాహన పెంచుకోవాలన్నారు. కార్డియాక్ అరెస్ట్‌లో ఉన్న వ్యక్తిని మనం కాపాడితే ఆతనితో పాటు అతని కుటుంబాన్ని కూడా కాపాడిన వాళ్ళమవుతామని తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ వెన్నా కస్తూరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు తమ కళాశాలలో నిర్వహించడం... మా విద్యార్థినీ విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించిన వైద్యులకు ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ వై.భవ్యరెడ్డి మాట్లాడుతూ అపస్మారక స్థితిలో ఉన్న బాధితుడిపై సిపిఆర్ ఎలా చేయాలో నేర్చుకున్న విద్యార్థులు ఆపదలో ఉన్న వారిని కాపాడే ప్రయత్నం చేయాలన్నారు. గుండెపోటుకు గురైన వ్యక్తిని ఎలా పునరుద్ధరించాలో బొమ్మల ద్వారా అవగాహన కల్పించారు. సిపిఆర్ అనేది గుండె కొట్టుకోవడం ఆగిపోయిన వ్యక్తికి ఛాతీ కుదింపు (కార్డియాక్ అరెస్ట్) ఇవ్వడంతో పాటు గుండెను పునఃప్రారంభించే లక్ష్యంతో శ్వాసను అందించడం, శ్వాసించడం ప్రస్తుత వైద్య మార్గదర్శకాల ప్రకారం 30 ఛాతీ కుదింపులతో పాటు రెండుసార్లు శ్వాసలను 100 కుదింపులు/నిమిషం వేగంతో నిరంతర చక్రాలలో ఇవ్వాలని సిఫార్సు చేస్తున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సుధాకరరెడ్డి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ కె.రాహుల్, అపోలో హాసిటల్ వైద్యులు, కిట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.రంగనాయకులు, కళాశాల ఎఒ బి. ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అనిల్ కుమార్, మనోహర్ పాల్గొన్నారు.

బీసీ హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ లేదు : ఎస్ఎఫ్ఐ

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్. వినోద్

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

బీసీ హాస్టళ్లపై జిల్లా అధికారులు పర్యవేక్షణ లేదని, మామూళ్ల మత్తులో విద్యార్థుల గురించి అధికారులు పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ విమర్శించారు. ఎస్ఎఫ్ఐ గిద్దలూరు డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గిద్దలూరు ప్రాంతంలోని బీసీ హాస్టల్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. గిద్దలూరు నియోజక వర్గం నుంచి వలస వెళ్లే ప్రజలు తమ పిల్లలు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో హాస్టళ్ల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడి హాస్టళ్ల జిల్లా కేంద్రానికి దాదాపు 140 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్నాయన్నారు. ఇక్కడి హాస్టళ్ల కేటాయించే వార్డెన్ పూర్తిగా జిల్లా అధికారి చెప్పు చేతుల్లోనే పని చేయాల్సి ఉందన్నారు. ఇక్కడి వార్డెన్లు హాస్టల్ విధులకు హాజరు కాకపోయినా, మెనూ అమలు చేయకపోయినా మామూళ్ల ముట్టజెప్పితే జిల్లా అధికారులు పట్టించుకోరని తెలిపారు. హాస్టళ్ల సమస్యపై ఫిర్యాదు చేసినా అవి చిత్తు కాగితాలుగా మిగిలిపోతున్నట్లు తెలిపారు. గత నెల 11న రాచర్ల మండలం యడవల్లి బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ మెనూ అమలు చేయకుండా, విధులకు హాజరు కాలేదన్నారు. ఈ నెల 10న బేస్తవారిపేట మండలం గలిజేరుగుళ్లబీసీ బాలుర హాస్టల్ వార్డెన్ విధులకు హాజరు కాకుండా, మెనూ అమలు చేయలేదన్నారు. ఈ విషయాన్ని ఆధారాలతో జిల్లా అధికారికి తాము ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గతంలో ఏసీబీ అధికారులు హాస్టళ్ల సందర్శించడంతో హాస్టళ్ల కొంత మేర సౌకర్యాలు మెరుగైనట్లు ఆయన తెలిపారు. తర్వాత పరిస్థితి మామూలుగా మారినట్లు తెలిపారు. హాస్టల్ విద్యార్థుల పరిష్కారం కోసం భవిష్యత్‌లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్ఎఫ్ఐ గిద్దలూరు అధ్యక్షుడు నారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

చదువు చెప్పిన గురువులను మరువరాదు

కలెక్టర్ దినేష్ కుమార్

గురువులను సన్మానిస్తున్న దృశ్యం

సైకిళ్లు అందజేస్తున్న ఎన్ఆర్ఐ శీనివాసులు, కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-కొండపి

తాము చదువుకున్న పాఠశాల, విద్యాబోధన చేసిన గురువులను ఎప్పటికీ మర్చిపోరాదని జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెరిదేపి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుకొని అమెరికాలో సాఫ్ట్‌వేర్ సంస్థ నిర్వహిస్తున్న ముప్పరాజు శ్రీనివాసులు ఆయా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వివిధ సామగ్రి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటేనే ఉన్నత స్థానాలకు చేరతారనే అభిప్రాయం సరికాదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పలువురు విద్యార్థులు ప్రభుత్వ , ప్రైవేటు రంగాలలో ఉన్నత స్థానాలలో దేశ విదేశాలలో రాణిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యారంగ అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎన్ఆర్ఐ శ్రీనివాసులు లాగే ప్రతి విద్యార్థికి కష్టపడి చదివి సమాజానికి, చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

ఎన్ఆర్ఐ ముప్పరాజు శ్రీనివాసులు

ముప్పవరం హైస్కూల్, పెరిదేపి ప్రాథమిక పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తానని ఎన్ఆర్ఐ ముప్పరాజు శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ముప్పవరం హైస్కూల్‌లో ప్రస్తుతం 110 మంది విద్యార్థులు ఉన్నారని, ఆ సంఖ్యలను వచ్చే విద్యాసంవత్సరం నాటికి 150 పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అలా చేస్తే ప్రతి తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతి అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం 2023 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన పెదకండ్లగుంట హైస్కూల్ విద్యార్థిని రావూరి స్రవంతి(541) రూ.15000 నగదు బహుమతిని కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఎన్ఆర్ఐ శ్రీనివాసులుకు అప్పట్లో విద్యా బోధన చేసిన విశ్రాంత ఎంఇఒ పివి.సుబ్బారావు, కె.ఉప్పలపాడులో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కె.లక్ష్మీనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు మాలకొండరాయుడును కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ వివిఎస్.సుబ్బారావు, పిఇఒ సామా సుబ్బారావు, మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ, ఎంపిడిఒ రమణమూర్తి, తహశీల్దారు శింగరావు, ఎంఇఒలు సురేఖ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ఉపకరణాల అందజేత

ముప్పవరం హైస్కూల్‌కు ప్రింటర్, స్కానర్, విద్యార్థులకు వాటర్ బాటిల్స్, వాటర్ ప్యిల్టర్, కూలింగ్ క్యానులు, గోగినేనివారిపాలెం నుంచి పాఠశాలకు వచ్చే 15 మందికి విద్యార్థులకు సైకిళ్లు, మొబైల్ మైక, స్పోర్ట్స్ కిట్, ఎస్టైప్ కుర్చీలు అందజేశారు. కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ప్రింటర్, స్కానర్, ఎస్టైపు కుర్చీలు , క్యూలింగ్ వాటర్ క్యానులు, ఐరన్ ర్యాకులు అందజేశారు. పెరిదేపి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాటర్ బాటిల్స్, రాత పుస్తకాలు అందజేశారు.

నేడు మంత్రి సురేష్ వైపాలెం రాక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శనివారం యర్రగొండపాలెం రానున్నట్లు వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబులరెడ్డి శుక్రవారం తెలిపారు. యర్రగొండపాలెం మండల పరిధిలోని మొగుళ్ళపల్లి గ్రామంలో నూతనంగా రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని మంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం అదే గ్రామంలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

రాఘవమ్మకు పతీ వియోగం

నివాళులర్పించిన సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు , సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్ రాఘవమ్మ పతీ వియోగం కలిగింది. ఆమె భర్త ఇసుకపల్లి రాఘవయ్య అనార్యోగంతో శుక్రవారం మరణించారు. ఆయన మతికి సిఐటియు ప్రకాశం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం.రమేష్, జిల్లా ఆఫీస్ బేరర్స్ జి శ్రీనివాసులు, జివి.కొండారెడ్డి , జివి. రాగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి. కల్పన, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.సత్యవతి ఉన్నారు.

వినూత్న రీతిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు

వినూత్న రీతిలో విద్యాబోధన

ప్రజాశక్తి- కంభం రూరల్

కంభం పట్టణం నాయక్ వీధిలో ఉన్న ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను వినూత్న రీతిలో విద్యాబోధన చేస్తున్నారు. విద్యార్థులను కుర్చీల్లో కూర్చుబెట్టి బోధన చేస్తున్నారు. ఈ విషయం గురించి ఉపాధ్యాయులను సంప్రదించగా వెనుకబడిన విద్యార్థులు చదువులో రాణించేందుకు వినూత్న బోధనా పద్ధతుల ద్వారా కొత్త, కొత్త ప్రయోగాలు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ఆవరణలో ఇంటి వాతావరణం కల్పించి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం ద్వారా అభ్యసనంలో మార్పులు తీసుకు రావచ్చునని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రతి రోజూ ప్రత్యేక సమయాన్ని కేటాయించి బోధన అందిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను ఉత్తమంగా తీర్చి దిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. అందుకోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వినూత్న రీతిలో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు రహమతున్నీసా బేగం, ప్రధానో పాధ్యాయురాలు సహేరా బేగంకు పలువురు అభినందనలు తెలిపారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

మాట్లాడుతున్న బత్తుల పద్మావతి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 జీవోఎంఎస్ 31 ప్రకారం బాల్య వివాహాలు అరికట్టాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశపు భవనంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివాహం డేట్ పెట్టుకునే సమయంలో వాళ్ల ఇంటి దగ్గరికి వెళ్లి జనన ధ్రువీకరణ పత్రం తీసుకొని వివాహానికి సరిపడు వయసు ఉందో లేదో చూడాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పాఠశాలల వద్ద బాల్య వివాహాల సంబంధించిన పోస్టర్లను అంటించాలన్నారు. ఏ గ్రామంలో అయినా బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలన్నారు. విఆర్ఒ, సర్పంచి, మండల స్థాయి అధికారులకు సమాచారం తెలియజేసి అందరం సమిష్టిగా కృషి చేస్తేనే బాల్య వివాహాలను అరికట్టవచ్చని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని అందరికీ అందజేయాలన్నారు. తెలిపారు. పౌష్టికాహారాన్ని తల్లి, పిల్లలు తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించాలని తెలిపారు. ప్రతి స్కూల్‌లో ఓ పోస్ట్ బాక్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలను నేరుగా చెప్పడానికి కొంతమంది విద్యార్థినిలు సంకోచిస్తారని లెటర్ ద్వారా అయితే వారికి జరుగుతున్న సమస్యను క్లుప్తంగా రాసి పోస్ట్ బాక్స్ వేస్తారని తెలిపారు. అప్పుడు వారి సమస్యను పరిష్కరించవచ్చునని తెలిపారు.అంగన్‌వాడీ కేంద్రాలు, కస్తూరిబా పాఠశాలలు ,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ కమిటీ జిల్లా సభ్యురాలు డి. నీలిమ, తహశీల్దారు రవీంద్రారెడ్డి, సిడిపిఒ ఎం.పద్మావతి, ఎస్ఐ జి. కోటయ్య, ఎంఇఒ ఆంజనేయులు, ఎంఇఒ- 2 మల్లు నాయక్ , సూపర్ వైజర్లు హేమలత, పద్మజ, సుబ్బమ్మ , శివలక్ష్మి, సార్డ్స్ సంస్థ ఎపిఎం మరియబాబు, అంగన్‌వాడీలు, సచివాలయ మహిళా పోలీసులు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్రజల మనసులో..

చెరగని ముద్ర వేసుకున్న 'మాదాసు' : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామ మాజీ సర్పంచి మాదాసు కష్ణమూర్తి మరణించి 15 సంవత్సరాలైన నేటికీ ప్రజల మనసులో చెరగని ముద్రవేసుకున్నారని ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు పేర్కొన్నారు. మాదాసు కష్ణమూర్తి 15వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కష్ణమూర్తి అభిమానులు మాట్లాడుతూ మాదాసు 13 సంవత్సరాలపాటు గ్రామ సర్పంచిగా పనిచేసి గ్రామాభివద్ధికి కషి చేసారన్నారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా చెక్ డ్యామ్ నిర్మించడంలో ఆయన కషి మరవలేమన్నారు. గ్రామంలో 1983లో వేసిన సిమెంట్ రోడ్లు ఇప్పటికీ చెక్కు చెదరలేదన్నారు. జూనియర్ కళాశాల తీసుకురావడంలో ఎనలేని కషిచేసారన్నారు. ఆ కళాశాలలో ప్రస్తుతం 400మంది పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. గ్రామాభివద్ధి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ కషి చేశారని తెలిపారు. ఆస్పత్రి తీసుకొచ్చేందుకు తుది శ్వాస వరకూ పోరాడన్నారు. ఎమ్మెల్యే సుధాకర్‌బాబు మాట్లాడుతూ చిరకాల ఆంక్ష అయిన ఆస్పత్రి కోసం తుదిశ్వాస వరకూ పోరాడిన కృష్ణమూర్తి ఆశయాన్ని వమ్ముచేయకుండా ఆసుపత్రి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెెలిపారు. కృష్ణమూర్తి ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసు కోవాలన్నారు. తొలుత గ్రంథాలయ కూడలి, దిన్నెమీద ఉన్న మాదాసు కష్ణమూర్తి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచి దేవరకొండ జయమ్మ, యు.శ్రీనివాసప్రసాదు, రాష్ట్ర డైరెక్టర్లు పేరాల చెన్నకేశవులు, కొలకలూరి విజయ కుమార్ , ఒరుగంటి మురళీ, మాదాసు నాగేశ్వరరావు, గద్దె రాజు, రామకష్ణ, శ్రీరాములు, దశరథ,పెంట్యాల శ్రీనివాసరావు, మాదాసు మధు, రాంబాబు, ఇనగంటి పిచ్చిరెడ్డి, వజ్రంబాబు, అమరా సుబ్బారావు, గ్రామస్తులు, కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోరును ప్రారంభిస్తున్న ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

మంత్రి సురేష్ సొంత నిధులతో తాగునీటి బోరు ఏర్పాటు

యర్రగొండపాలెం : పుల్లలచెరువు మండల పరిధిలోని గిరిజన తాండలో తాగునీటి సమస్య నెలకొంది. గిరిజనులు ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి సురేష్ తన సొంత నిధులు రూ.3 లక్షలు ఖర్చు చేసి తాగునీటి బోరును ఏర్పాటు చేయించారు. ఈ బోరును ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యకమ్రంలో సొసైటీ డైరెక్టర్ రఘు, వైసిపి నాయకులు వీరారెడ్డి, వెంకటేశ్వర్లు ,హరి నాయక్, ఏడుకొండలు, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విలీన పాఠశాలలపై యుటిఎఫ్ సర్వే

ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-చీమకుర్తి

జీవో నంబర్ 117 కారణంగా మెర్జింగ్ అయిన పాఠ శాలలపై యుటిఎఫ్ ఆధ్వర్యంలో సర్వే ప్రారంభమైంది. అందులో భాగంగా మండలంలోని బండ్లమూడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను యుటిఎఫ్ అధ్యక్షుడు నక్కావెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం శుక్రవారం పరిశీలించింది. బండ్లమూడి ప్రాథమిక పాఠశాల జీవోనంబర్ 117 కారణంగా బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలీనమైంది. దీంతో ఈ పాఠశాలలో 1,2 తరగతులు మాత్రమే మిగిలాయి. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను వాకి తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల్లో చేర్చుతున్నారు. యుటిఎఫ్ బృందం మద్దిపాడు మండలం తెల్లబాడు, దొడ్డవరం, చీమకుర్తి మండలం పల్లామల్లి, బండ్లమూడి, సంతనూతలపాడు మండలం చిలకపాడు, తక్కెళ్ళపాడు పాఠశాలలను సందర్శించి వివరాలు నమోదు చేశారు.ప్రస్తుత విద్యార్థుల సంఖ్య గత మూడేళ్లుగా విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, ఉన్నత పాఠశాల స్థితిగతుల గురించి నమోదు చేశారు. అనంతరం ఉపాధ్యాయులు, బండ్లమూడి సర్పంచి డి.వెంకటలక్ష్మితో మాట్లాడారు. అదేవిధంగా పలువురు ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. పాఠశాలలు మెర్జింగ్‌కు ముందు ఎలా ఉన్నాయి?మెర్జింగ్ తరువాత ఎలా ఉన్నాయి? అనే అంశాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ పిల్లలు కిలోమీటరు నడిచి వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రోడ్డు దాటలంటే భయమేస్తున్నట్లు తెలిపారు. గతంలో పెద్ద పిల్లలతో చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్ళేవారని తెలిపారు.మెర్జింగ్ వల్ల చిన్న పిల్లలు చదువులకు దూరం కాకుండా ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నాట్లు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో మెర్జింగ్ పాఠశాలలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెర్జింగ్ వలన ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పడిపోయిందన్నారు. సర్వే రిపోర్టును ఈనెల 28న అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు ఎస్‌కె.అబ్దుల్‌హై, జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, రమేష్, వీరారెడ్డి, రామ్మోహనరావు, సాంబ శివరావు, బండ్లమూడి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంతారావు పాల్గొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాశక్తి-కనిగిరి

బీమారంగంలో జిఎస్‌టిని రద్దు చేయాలని కోరుతూ స్థానిక ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం వద్ద ఎఒఐ ఆధ్వర్యంలో ఎల్ఐసి ఏజెంట్లు శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఒఐ సౌత్‌సెంట్రల్‌జోనల్ కమిటీ సభ్యులు కొండయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బీమారంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు తెలిపారు. ఫలితంగా పాలసీదారులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. అనంతరం బిఎం పిసిహెచ్‌వి సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతయ్య, కోటేశ్వరరావు, సునీల్, తులసిరామ్, మహేంద్ర, మహేష్ పాల్గొన్నారు.

జెవివి జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శని, ఆదివారాల్లో జన విజ్ఞాన వేదిక 17వ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు జెవివి జిల్లా కార్యదర్శి ఎస్ఎండి రఫీ శుక్రవారం తెలిపారు. ఈ మహాసభలకు ప్రధాన వక్తలుగా పాపులర్ సైన్స్ రచయిత ఎస్.వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ హాజరవుతారన్నారు. ప్రఖ్యాత మెజిషియన్ బివి.రామన్ ఇంద్రజాల ప్రదర్శన, కళ్లకు గంతలు కట్టుకుని బైక్ నడుపుట, గాజు పెంకులపై నడవటం, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. మహాసభల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

'కదిరి'కి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు కదిరి బాబూరావుకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో కదిరి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో కనిగిరికి చెందిన పలువురు వైసిపి, టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానుల మధ్య బాబూరావు కేక్ కట్ చేశారు.

వార్డు ఉపఎన్నిక ఏకగ్రీవం

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు పంచాయతీ పరిధిలోని గోపాలునిపల్లె 15 వార్డు ఉప ఎన్నిక ఏక గ్రీవంగా కానుంది. ఈ వార్డుకు సల్లగొలుసుల శారద ప్రసాద్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు గడవు కూడా ముగింది. దీంతో ఆమె ఎన్నిక ఏక గ్రీవమైనట్లే. అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

పత్తి పంట పరిశీలన

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అధిక ఉష్ణోగ్రత నేపథ్యంలో పత్తి పంటలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఎఒ దేవిరెడ్డి శ్రీనివాసులు తెలిపారు. మండల పరిధిలోని వేములకోట గ్రామంలో సాగులో ఉన్న పత్తి పంటను వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత కారణంగా పత్తి పంట బెట్టకు వచ్చినపుడు 2 శాతం పొటాషియం నైట్రేట్, 2 శాతం యూరియా దపాలుగా పిచికారీ చేయాలన్నారు. ఇలా చేస్తే మంచి ఫలితం ఉంటుందన్నారు. పత్తిలో పండాకు తెగులు నివారణగా లీటరు నీటిలో 10గ్రాముల మెగ్నీషియం సల్ఫేటు, 20 గ్రాముల యూరియా కలిపి 5 నుంచి 7 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. పత్తి పంటను చిత్త పురుగులు ఆశించి ఆకులను తింటున్నట్లుగా తాము గుర్తించినట్లు తెలిపారు. దీంతో పంట ఎదుగుదల తగ్గినట్లుగా గమనించినట్లు ఆయన తెలిపారు. పురుగుల నివారణగా లీటరు నీటిలో 2 మిల్లీ లీటర్ల క్లోరోపైరిపాస్ పిచికారీ చేయాలన్నారు. అనంతరం చింతకుంట, తిప్పాయపాలెం గ్రామాల పరిధిలోని ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వేములకోట ఆర్‌బికె సిబ్బంది మల్లికార్జున్, భాగ్యలక్ష్మి, ఆయా గ్రామాల్లోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

భావితరాల కోసం ప్రకృతిని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

భావితరాల భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ప్రజలకు సూచించారు. మండలంలోని పడమర బాపట్లలోని యూపి స్కూల్‌లో నా మట్టి నాదేశం కార్యక్రమంలో ఆమన మాట్లాడుతూ భారత దేశం బ్రిటీష్ పాలన నుండి విముక్తి పొంది 75 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశం కోసం వీరులు చేసిన త్యాగాల వల్ల మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. భారత జాతి మనుగడను కాపాడడానికి అందరూ కలిసి కట్టుగా ఉండాలన్నారు. చిన్నప్పటి నుండి పిల్లలకు సాంస్కృతిక సంప్రదాయాలు నేర్పాలన్నారు. ఎంఎల్‌ఎ కోన రఘుపతి మాట్లాడుతూ భారత దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన వీరులను స్మరించుకోవాలని అన్నారు. మానవ అభివృద్ధికి మొక్కలు నాటాలన్నారు. నీరు, మొక్కలు ఉంటేనే మానవ మనుగడ

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్, ఎంఎల్‌ఎ కోన

ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మండలానికి చెందిన అమరవీరులు మర్రుపోలు జశ్వంత్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి తల్లిదండ్రులను సన్మానించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. జాతీయ జెండాకు వందన చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి అర్జున్, డ్వామా పిడి వై శంకర్ నాయక్, డిఇఒ రామారావు, ఎంపీడీఓ రాధాకృష్ణ పాల్గొన్నారు.

భట్టిప్రోలు : వేమూరు మండలం చావలిలో నా మట్టి, నా దేశం ర్యాలీ నిర్వహించారు. జెడ్పిటిసి గాజుల హేమలత శిలాఫలకాన్ని

సూరేపల్లి జవాన్లను సత్కరిస్తున్న గ్రామస్తులు

అవిష్కరించారు. స్వతంత్ర సమర యోధులకు సన్మానం చేశారు. గ్రామంలో మొక్కలు నాటారు. జెండా వందనం చేసి ప్రతిజ్ఞ చేశారు. పిఏసిఎస్ చైర్మన్ గాజుల భాను ప్రకాష్ ఉన్నారు. సురేపల్లిలో విశ్రాంత ఆర్మీ జవాన్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోర్ల విజయలక్ష్మి, ఎంపిటిసి రావు రాజేశ్వరి, ఎంపిడిఓ చంద్రశేఖర్, కార్యదర్శి అనురాధ, నాయకులు మోర్ల సత్యనారాయణ, శేకరం పాల్గొన్నారు.

చుండూరు : నా భూమి నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ సచివాలయం ఎదుట నిర్వహించారు. తహశీల్దారు బి కనకదుర్గ, ఎంపీపీ జాలాది రూబెన్, సర్పంచి మేడికొండ విజయభాస్కర్ పాల్గొని జాతీయ జండాకు వందనం చేశారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. మొక్కలు నాటుకోవాలని, మన నేలని మనం కాపాడుకోవాలని అన్నారు. కాలుష్యం లేని వాతావరణాన్ని పొందాలని అన్నారు. గ్రామంలో ఆజాదీకా అమృత మహోత్సవ్ ర్యాలి నిర్వహించారు.

రేపల్లె : దేశాన్ని గౌరవించుకునేలా చేపట్టిన కార్యక్రమమని మున్సిపల్ చైర్మన్ కట్టా మంగ అన్నారు. వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ విశ్వనాథగుప్తతో కలిసి నా భూమి నామట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ బి విజయ సారథి, ఆర్డిఓ జగన్నాథం, పార్థసారథి, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, కట్టా సుబ్బారావు పాల్గొన్నారు.

సూక్ష్మపరికరాల బండ్లలకు జెండా ఊపుతున్న చైతన్య

రైతులకు స్ప్రింకర్లు పంపిణీ

అద్దంకి : డ్రిప్పు, స్ప్రింకర్లు ఉపయోగించడం వల్ల తక్కువ నీటితో మంచి దిగుబడి సాధించవచ్చని వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. సాంకేతిక పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక మార్కెట్ ఆవరణలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో డ్రిప్పు, స్ప్రింకర్ల పంపిణీలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి రమణ మాట్లాడుతూ డ్రిప్పు 90శాతం, స్పింకర్లు 55శాతం సబ్సిడీతో రైతులకు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. జిల్లాలో 45మంది రైతులకు రూ.46లక్షల విలువైన పరికరాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.1139లక్షలు సబ్సిడీగా 1451 మంది రైతులకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ పరికరాల వల్ల సబ్సిడీతోపాటు విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. 50-60శాతం దిగుబడులు నాణ్యతతో ఉంటాయని అన్నారు. అరటి, బొప్పాయి, జామ, మామిడి, మిర్చితో పాటు వివిధ రకాల కూరగాయల సాగుకు వీటిని వినియోగించవచ్చని తెలిపారు.

మాట్లాడుతున్న ఎఒ సుమంత్‌కుమార్

15లోపు పంట నమోదు

ప్రజాశక్తి - కర్లపాలెం

రైతుల పంటలను ఈ నెల 15లోపు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఎఒ సుమంత్ కుమార్ తెలిపారు. కౌలు రైతులకు వ్యవసాయరుణాలు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని మండల స్థాయి రైతు సలహా మండలి సమావేశంలో తెలిపారు. అన్ని బ్యాంకులకు ఆదేశాలు ఇచ్చామ తెలిపారు. పంట భీమా, మద్దతు ధర, సున్నా వడ్డీ, పంట రుణాలు, పంట నష్టం పొందాలంటే పంట నమోదు తప్పనిసరని తెలిపారు. నమోదుకు ఆధార్, ఐబీ, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్‌లతో రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - రేపల్లె

ఈరోజు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు పట్టణంలోని ఆర్కే మోడల్ స్కూల్, రాజశ్రీ ఒక్కపొడి కంపెనీ, రాజేష్ థియేటర్, డొంకరోడ్డు, వలీవలకొండచర్చి రోడ్డు, రాజ్యలక్ష్మి థియేటర్ పక్క రోడ్, ఎంసీఏ హాల్ ఏరియాలలో విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. విద్యుత్ నియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగుల వార్షికోత్సం

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ చీరాల యూనిట్ 27వ వార్షికోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల బ్రహ్మారెడ్డి, గోర్పుని శివప్రసాదరావు తెలిపారు. పాపరాజుతోటలోని బాపనమ్మ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి ఎంఎల్‌సి కత్తి నరసింహారెడ్డి, రాష్ట్ర సంఘ అధ్యక్షులు కె అల్ఫ్రెడ్, ఇతర నాయకులు పాల్గొంటారని తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

గాయపడ్డ కానిస్టేబుళ్లకు ఎస్‌పి పరామర్శ

- ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు
- ఇరు వర్గాల 40మందిపై కేసు నమోదు
- పోలీసులుకు ఎమ్మెల్యే కరణం పరామర్శ

ప్రజాశక్తి - చీరాల

వేటపాలెం మండలం రామన్నపేట పంచాయితీ ఉప ఎన్నికల సందర్భంగా ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో గాయపడ్డ పోలీసు కానిస్టేబుల్‌ను ఎస్‌పి వకుల్ జిందాల్ పరామర్శించారు. సిబ్బందికి పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ధైర్యంగా విధులు నిర్వహించాలని అన్నారు. ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని అన్నారు. ఎంఎల్‌ఎ కరణం బలరామ కృష్ణమూర్తి, మాజీ ఎంఎల్‌ఎ ఆమంచి కృష్ణమోహన్ అనుచరులు మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా విధులు నిర్వహిస్తున్న వేటపాలెం

కానిస్టేబుల్‌ను పరామర్శిస్తున్న ఎస్‌పి

మహిళా కానిస్టేబు చెన్నుపాటి సునీత, చీరాల ఒకటో పట్టణ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ తన్నీరు శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. చీరాల వైద్యశాలలో చికిత్స పొందుతున్న వీరిని ఎస్పీ పరామర్శించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి సుభాషిణిని అడిగి ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయపడ్డ వారితో మాట్లాడి భరోసా కల్పించారు. రూ.15వేల నగదును అందజేశారు. ఇరువర్గాలకు చెందిన 40మందిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. ఎస్పీ వెంట ఎస్బీ ఇన్స్పెక్టర్ ఎ శ్రీనివాస్, చీరాలు సీఐలు వి మల్లిఖార్జునరావు, కె సోమశేఖర్, ఎ మల్లిఖార్జునరావు ఉన్నారు.

ఎమ్మెల్యే బలరాం పరామర్శ

ఘర్షణలో గాయపడిన కానిస్టేబుల్ సునీతను ఆసుపత్రిలో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి లోని వార్డులను ఆయన తనిఖీచేశారు.

కానిస్టేబుల్‌ను పరామర్శిస్తున్న బలరాం

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మహిళలు

'సున్నా వడ్డీ' నిధులు విడుదల

భట్టిప్రోలు : పొదుపు సంఘాల మహిళలకు 4వ విడత సున్నా వడ్డీ పథకం క్రింద 1102 గ్రూపులకు రు.1.53కోట్లు విడుదల చేసినట్లు ఏపిఎం శ్రీమన్నారాయణ తెలిపారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో సిసి హనోక్ ఆధ్వర్యంలో జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఎంపిపి డివి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, సర్పంచ్ దారా రవికీరణ్మయి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు చెన్నయ్య, బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని శారద ఐటిఐ కాలేజీలో జాబ్ మేళా నిర్వహించారు. 22మంది విద్యార్థులు అప్రెంటిస్ షిప్‌కు ఎంపికైనట్లు కరస్పాండెంట్ బడుగు వెంకట నారాయణ తెలిపారు. విజయవాడలోని

మేళాలో ఎంపికైన విద్యార్థులు

నిడమానూరు నందు గల అనుబంధ ఉత్పత్తుల కంపెనీలు ఇంటర్వ్యూస్ నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేశారని అన్నారు. ఈ కంపెనీలో రాకెట్స్ కు సంబంధించిన పరికరాలు తయారు చేస్తారని తెలిపారు. ఎంపికైన వారికి రూ.10వేల వేతనంతోపాటు క్యాంటిన్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. ఏడాది తరువాత పెర్మినెంట్ ఎంప్లాయ్ గా పరిగణిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండే ప్రసాద్, కాట్రగడ్డ మల్లికార్జునరావు, ఈ సుధా, చైర్మన్ బడుగు శారద పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ ప్రవేశాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - రేపల్లె

2023-24 పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లమో ప్రవేశాల కొరకు వెబ్-ఆప్షన్స్ నమోదు ప్రక్రియ 11న శుక్రువారం నుండి ప్రారంభం కానున్నాయని రేపల్లె గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. 14 వరకు ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చని తెలిపారు. కళాశాల సహాయక కేంద్రంలో పాలిసెట్ సర్టిఫికేషన్ వెరిఫికేషన్ పూర్తయిన విద్యార్థులకు వెల్-ఆప్షన్స్ నమోదు చేయుటలో తోడ్పాడు అందిస్తామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

టిడిపి ఇన్‌ఛార్జి కొండయ్య అరెస్ట్

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నపేట పంచాయతీలో జరగనున్న వార్డు ఉప ఎన్నికలలో అధికార ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని చీరాల టిడిపి ఇన్చార్జి ఎంఎం కొండయ్య ఆరోపించారు. పంచాయితీలోని రెండు వార్డులకు 16నామినేషన్లు దాఖలైతే కేవలం అధికార ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తికి చెందిన నలుగురు మాత్రమే నామినేషన్లు వేసినట్లు ప్రకటించడం వెనక తీవ్ర కుట్ర జరిగిందని కొండయ్య ఆరోపించారు. ఈ అన్యాయంపై తమ కార్యకర్తలతో కలసి చీరాల ఆర్డీవో ఆఫీస్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళుతున్న తనను చీరాల రూరల్ సీఐ మల్లికార్జునరావు అదుపులోకి తీసుకొని వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు తరలించారని అన్నారు. ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి తన కొడుకుకి రాజకీయ వారసత్వాన్ని అందించాలని ఇలాంటి దుర్మార్గ చర్యలకు ఒడికట్టారని ఆరోపించారు. గతంలో ఉన్న ప్రజాప్రతినిధిని రౌడీలుగా చూయించి ఈయన ఎన్నికలలో గెలుపొందారని అన్నారు. ఇప్పుడు ఆయన ప్రజాస్వామ్యాన్ని కూని చేసే చర్యలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా 30యాక్ట్ అమలులో ఉన్నందున గుంపులుగా వెళుతున్న వీరిని అదుపులోకి తీసుకుంటున్నట్లు చీరాల రూరల్ సీఐ మల్లికార్జునరావు తెలిపారు.

పోలీసు స్టేషన్ వద్ద కొండయ్య

ఈ క్రాప్ నమోదు చేస్తున్న ఎఒ బాలాజీగంగాధర్

ఖరీఫ్ సాగుకు ఈ క్రాప్ నమోదు

చెరుకుపల్లి : రైతులందరూ ఖరీఫ్ సాగుకు పంటలను ఈక్రాప్ చేయించుకోవాలని వ్యవసాయాధికారి టి బాలాజీ గంగాధర్ కోరారు. మండలంలోని రాంబోట్లపాలెంలో ఈ క్రాప్ నమోదును ఆయన శుక్రవారం పరిశీలించారు. ప్రతి రైతు తమ పరిధిలోని రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించి ఈ క్రాప్ నమోదు చేయించుకుంటే రైతులకు వచ్చే సబ్సిడీలు, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు పొందవచ్చని తెలిపారు.

150 మందికి దంత పరీక్షలు

ఇంకొల్లు రూరల్ : స్థానిక బాలికోన్నత పాఠశాలలో 150మంది విద్యార్థులకు డాక్టర్ కారుమూడి సుబ్బారెడ్డి ఉచిత దంత పరీక్షలు చేశారు. విద్యార్థులకు దంత లోపాలను గుర్తించి సూచనలు, సలహాలు ఇచ్చారు. అవసరమైన వారికి ఉచితంగా వైద్యం చేస్తానని తెలిపారు. డాక్టర్ సుబ్బారెడ్డిని క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు కమలేశ్వరరావు, హెచ్‌ఎం రావి నాగేశ్వరి పాల్గొన్నారు.

'కెఎస్‌ఆర్'లో ఐటి దాడులు

ప్రజాశక్తి-చీరాల

చీరాలలోని కెఎస్‌ఆర్ హ్యాండ్లూమ్స్‌లో ఇన్‌కంటాక్స్ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. మొత్తం 12 మంది ఇన్కమ్ టాక్స్ అధికారులు రాగా వారిలో కొంతమంది మహిళలు ఉన్నారు. ముందు కొనుగోలుదారులుగా రిటైల్ సెక్షన్‌లోకి వచ్చిన మహిళలు వస్త్రాలు కొనుగోలు చేస్తున్నట్లుగా మాట్లాడుతూ మీకు ఎక్కడెక్కడ బ్రాంచీలు ఉన్నాయి.? అనే వివరాలు కనుక్కోవటానికి ప్రయత్నం చేయగా అనుమానం వచ్చిన కెఎస్‌ఆర్ బామ్మర్ది, మేనేజర్ స్వామి ఎవరికో ఫోన్ చేయబోగా ఐటి అధికారులు వారి వద్ద నుంచి ఫోన్లు మొత్తం స్వాధీనం చేసుకున్నారు. అకౌంట్ సెక్షన్‌లో ఉన్న అందరి ఫోన్లనూ తీసేసుకున్నారు. తాము ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ నుంచి వచ్చినట్లుగా చెప్పినట్టు సమాచారం. శుక్రవారం ఉదయం పది గంటలకు ప్రారంభమైన తనిఖీలు రాత్రి వరకు కొనసాగాయి. కెఎస్‌ఆర్ హ్యాండ్లూమ్స్ వేటపాలెం మండలం కొత్తపేటలో ఉంది. దీనికి సంబంధించి దేశంలో, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అనేక పేర్ల మీద పలు సంస్థలు నడుస్తున్నట్లుగా ఐటి అధికారులు అనుమానిస్తున్నారు.

ఢిల్లీలో దోస్తీ..గల్లీలో కుస్తీ..

- మోడీ మెప్పు కోసం నాయకుల తహతహ
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-మద్దిపాడు

రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధిని విస్మరించిందని, మోడీ మెప్పు కోసం నాయకులు తహతహలాడుతున్నారని ఢిల్లీలో దోస్తీ.. గల్లీలో కుస్తీ.. అన్నట్టు వారి పరిస్థితి ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అన్నారు. సంతనూతలపాడు నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశం మల్లవరంలోని గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును నొక్కి దాడులకు పాల్పడుతోందన్నారు. దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. మణిపూర్ ఘటనపై రాష్ట్రంలోని అధికార పార్టీ, ప్రతిపక్షం నోరు మెదపకపోవడం మంచి పరిణామం కాదన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపి పార్లమెంట్లో ప్రవేశపెట్టే ప్రతి బిల్లునూ వీళ్ల ఆమోదిస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీసేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అందరం ఐక్యంగా ఉండి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు పేరిట సంక్షేమం అని పేరు చెప్పి ఇతర అంశాలను పక్కన పెడుతోందన్నారు. విద్యుత్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతిపక్షమైన టిడిపి సీఎం కుర్చీ కోసం తపన పడుతోందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న వనరులను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. గుండ్లకమ్మ గేట్లను వెంటనే రిపేరు చేసి, కుడి, ఎడమ కాలువలలోని ముళ్ళ చెట్లను తొలగించి చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలన్నారు. రామతీర్థం జలాశయం కూడా అధ్వానంగా తయారైందని గేట్లను మరమ్మతులు చేయాలన్నారు. రెండేళ్ల నుండి కారుమంచి ఎన్‌ఎస్పీ కాలువ బాగు చేయకపోవడంతో 25 గ్రామాలకు తాగు, సాగునీరు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గ్రానైట్ సంక్షోభంలో పడిందని వారిని ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకపోగా వారి మీద అధికార యంత్రాంగం, నాయకులు దాడులు పెరిగాయన్నారు. చీమకుర్తి-ఒంగోలు నాలుగో లైన్ల రోడ్డు లేకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని, వెంటనే నాలుగు లైన్లు రోడ్డు నిర్మాణం చేపట్టాలని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్ డి హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రఘురాం, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు, మద్దిపాడు మండల కార్యదర్శి ఉబ్బ ఆదిలక్ష్మి, నాగులుప్పలపాడు కార్యదర్శి టి శ్రీకాంత్, సంతనూతలపాడు కార్యదర్శి బంక సుబ్బారావు, చీమకుర్తి కార్యదర్శి పూసపాటి వెంకటరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వై.వెంకటేశ్వరరావు



చెక్కు అందజేస్తున్న కలెక్టర్ రంజిత్‌బాషా

మహిళా సాధికారత కోసం

సమర్ధవంతంగా సంక్షేమ పథకాలు

కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం సమర్ధవంతంగా అమలు చేస్తోందని కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ నాలుగో విడత నగదు పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన సమావేశ మందిరంలో జరిగింది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించిన కార్యక్రమాన్ని మహిళలంతా తిలకించేలా జిల్లాలో ఏర్పాట్లు చేశారు. ఆర్థిక, సామాజిక రంగాలలో మహిళలు అభివద్ధి చెందడానికి ప్రభుత్వం కషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ముందుకు సాగాలన్నారు. జిల్లాలోని మహిళలు అభివృద్ధి వైపు అడుగులు వేయాలన్నారు. తదుపరి జిల్లాలోని లబ్ధిదారులైన పొదుపు మహిళలకు రూ.48.80 కోట్ల నగదును జిల్లా కలెక్టర్, జెడ్పి చైర్ పర్సన్, శాసనమండలి చీఫ్ విప్, శాసనసభ్యులు కలసి చెక్కు రూపంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె. హెనీక్రిస్టీనా, శాసన మండలి చీఫ్ విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి, డిఆర్‌డిఎ పీడీ బి.అర్జున్ రావు, ఎల్.డి.ఎం.కష్ణ నాయక్, డి ఆర్ డి ఏ డిపిఎం లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

స్వశక్తి సంఘాలకు అండగా ప్రభుత్వం

కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సున్నా వడ్డీకి రుణాలు మంజూరు చేస్తూ స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. ఈ పథకంలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో వడ్డీ డబ్బులను జమ చేసేందుకు శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాల్గొనగా, దానికి అనుబంధంగా జిల్లా స్థాయిలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు ట్రైనీ కలెక్టర్ శౌర్య పటేల్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎస్ ప్రసాద్‌రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు బ్యాంకు చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పభుత్వం చేస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకునేందుకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ మహిళలకు అన్ని విషయాలలో అండగా ఉంటూ. తనది మహిళా పక్షపాత ప్రభుత్వమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరూపించుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మూరి కనకారావు, రాష్ట్ర టైలర్ డెవలప్మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ ఛైర్‌పర్సన్ షేక్ సుభాన్ బీ, డిఆర్‌డిఏ, మెప్మా పీడీ టి.రవికుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు 'మన రాజ్యాంగం'పై సెమినార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో స్థానిక కర్నూల్ రోడ్ ది ఒంగోలు కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ హాలులో 'మన రాజ్యాంగం - ఒక అవసరం' అనే అంశంపై ఆదివారం సాయంత్రం 4 గంటలకు సెమినార్ జరుగుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. సెమినార్‌లో ప్రధాన వక్తలు డాక్టర్ వి.బ్రహ్మా రెడ్డి, డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు పాల్గొంటారన్నారు. సాయంత్రం సాయంత్రం 5 గంటలకు కీర్తిశేషులు జంపా కష్ణ కిషోర్‌కి సంతాపం తెలియజేస్తూ సంస్మరణ సభ జరుగుతుందన్నారు. సెమినార్‌లో జనవిజ్ఞాన వేదిక సభ్యులు, మిత్రులు, అభిమానులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.